# చరిత్ర పురుషుడు యేసు, ప్రజలు విశ్వసించే యేసు ఒక్కడేనా? కార్యక్రమం 5.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** చరిత్ర పురుషుడు యేసును గురించిన చర్చ నేడు ప్రజలలోను, విద్యాలయాలలోను ఒకే ముఖ్యాంశంగా మారి, Time, News Week, U. S. News & World Report వంటి అనేక మాగజైన్లలో ప్రముఖంగా ఈ చర్చలు ముద్రించబడుతున్నాయి. అంతేకాక, 'Media Jesus Seminar' అనబడే ఒక స్వేచ్ఛా వాదుల బృందం ప్రచురిస్తున్న అనవసరమైన సంగతులకు అధిక ప్రాధాన్యత నిస్తున్నది. క్రొత్త నిబంధన పండితులలో ఈ బృందానికి చెందిన స్వేచ్ఛా వాదులు చాలా తక్కువగా ఉన్నారు.
చరిత్ర పురుషుడైన యేసుకు సంబందించిన చిక్కు ప్రశ్నలను ఈ రోజు లోతుగా పరిశీలించి మాత పక్షపాతం లేని ఆధారాలలోను, క్రొత్త నిబంధనకు సంబంధించిన ఆధారాలలోను చరిత్ర పురుషుడు యేసు, క్రైస్తవులు విశ్వసిస్తున్న యేసు అని నిరూపించే అనేక చరిత్ర సత్యాలను ఈ కార్యక్రమంలో వివరించబోతున్నాము.
ఈనాటి మన అతిథి ప్రపంచ ప్రఖ్యాత వేదాంతి 'హిస్టోరికల్ జీసస్' పుస్తక రచయిత డా. గేరి హెబర్ మాస్. ఈయన మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ నుండి Ph.D అందుకున్నారు. ఆక్స్ఫర్డ్, ఇంగ్లాండు, ఇమ్మానుయేలు కళాశాల నుండి రెండవ డాక్టరేట్ అందుకున్నారు. డా. హెబర్ మాస్, లిబర్టీ విశ్వవిద్యాలయము లోని ఫిలాసఫీ మరియు థియోలాజీ శాఖకు ఛైర్మన్ గా ఉన్నారు. యేసు క్రీస్తు జీవితాన్ని గురించి ఈయన వ్రాసిన వందకు మించిన వ్యాసాలు ప్రముఖ పండిత జర్నళ్లలో ప్రచురితమైనాయి.
నేటి జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో ఏకీభవించండి. పురాతన చరిత్ర పురుషుడు యేసు జీవితాన్ని కూడా ఎందుకు అమితంగా పరిశీలించారో తెలుసుకోండి.

++++

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** స్వాగతం. జీసస్ సెమినార్ సంస్థలోని మిత వాద పండితులలో చాలా కొద్ది మంది ప్రచారం చేస్తున్న అబద్ధపు అంశం కొంత ప్రజాధారణ పొందింది. యేసు క్రీస్తును విశ్వసించడానికి అవసరమైన సాంప్రదాయక క్రైస్తవ విశ్వాసాలు, చరిత్ర ఆధారాలు చాలా తక్కువగానే దొరికాయని వారంటున్నారు. ఐతే గతవారం విమర్శక పండితులు అందరూ అంగీకరించిన యేసును గురించిన 12 చరిత్ర సత్యాలను డా. గేరి హెబెర్ మాస్ వివరించి, జీసస్ సెమినరీ వారి వారం తప్పు అని చెప్పారు. ఈ రోజు ఆ సత్యాల ప్రాధాన్యతను పరిశీలించబోతున్నాము మన అతిథి డా. గేరి హెబెర్ మాస్, ఈయన మిచిగాను స్టేట్ లో Ph. D.

చేస్తున్నప్పుడు ఈ వాస్తవాలను లోతుగా పరిశీలిస్తుండేవాడు. నాస్థికుడుగా ఉన్న ఇతడు ఈ వాస్తవాలను బట్టి యేసు క్రీస్తు విశ్వాసిగా మారాడు. ఈ సత్యాలు మలనను ఎలా మార్చివేస్తాయో వివరిస్తున్నాడు. జాగ్రత్తగా వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** గత కార్యక్రమంలో మనకు లభించిన అరడజను సాక్ష్యాధారాలను గురించి చెప్పుకుని ముగించుకున్నాము- యేసు మరణించి తిరిగి లేచాడని దీన్ని బట్టి మనం వాదించగలము.

ఇక్కడ ఒక వ్యక్తి గత అంశం. కనీసం నాజీవితంలో ఈ వాస్తవాలు ప్రధాన పాత్రవహించడానికి కారణం, నేను పది సంవత్సరాలు నాస్తికునిగా జీవించాను క్రైస్తవులతో వాదిస్తుండేవాడిని. నిజానికి, మత విషయాల్లో ఎవరు భక్తిగా ఉన్నా వారితో వాదిస్తుండే వాడిని. అతడు యెహోవా విట్నెస్ లో ఉండవచ్చు మోర్మాన్ కావచ్చు సాధారణంగా క్రైస్తవుడై యుండేవాడు. వారు చెబుతున్న ఆధారాల్ని నేను తోసిపుచ్చుతుండేవాడిని. మీకు దాన్ని గురించిన ఆధారాలు లేవు. ఇది సువార్తలలోనిది. మీకు ఆధారాలు లేవు. ఆధారాలు లేవనే వాడిని. మతాన్ని నేను యూనివర్సిటీలో అధ్యయనం చేసి అలాగే ఆలోచిస్తుండేవాడిని. ఈ నాలుగు సత్యాల్ని కావాలంటే ఇంకా తగ్గించుకోవచ్చుగాని విశ్వాసించడానికి క్రైస్తవులకు వాక్కు ఉన్నదని ఈ సత్యాలు చెబుతున్నాయి. ఐతే దీన్ని వ్యతిరేకించేవారికి, సహజ సిద్ధాంతాలన్నీ పొరపాటని, క్రీస్తు మృతులలోనుంచి లేచాడని, నిరూపించడానికి కేవలం కొన్ని చరిత్ర ఆధారాలను సత్యాలను చూపిస్తే సరిపోతుంది. ఈ ఆరు సత్యాలు అదే పని చేస్తున్నాయని అనుకుంటాను. మేము ఏమి చేస్తున్నామనేది చెబుతున్నాను.

విమర్శకుల విధాన్నాన్నే మేము ఇక్కడ అనుసరిస్తున్నాము. వారిలాగే ఆలోచిస్తూ, బైబిలు గ్రంధం కేవలం పురాతన కాలములో వ్రాయబడిన మామూలు గంధమే నని చెబుతున్నాము. పురాతన గ్రంధం కాక అదేమౌతుంది. పురాతన గ్రంధమే. దానిలో కొన్ని పేజీలున్నాయి. పేజీలలో మాటలున్నవి. ఇది అందరికీ తెలిసిన సంగతే, ఐతే బైబిలు గ్రంధాన్ని పురాతన సాహిత్య గ్రంధంగా తలంచినా, దానిలో ప్రధానంగా ఉన్న సత్యాలను మనం కనుగొన గలము. కేవలం దీన్ని ఆధారంగా తీసుకుని, యేసు క్రీస్తు చనిపోయి తిరిగి లేచాడని మనం బలంగా వాదించగలము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** తర్వాత, పన్నెండు సత్యాలలో కొన్నిటిని లోతుగా పరిశీలించబోతున్నాము. మొదటిది, యేసు నిజంగా సిలువపై మరణించాడా? యేసు సిలువపై మరణించ లేదని, అక్కడ మరొకటి ఏదో జరిగిందని ఖురాను చెబుతున్నది. అంతేకాక అంతేకాక, సహజ సిద్ధాంత పండితులు యేసు సిలువపై మరణించలేదనీ, మూర్ఛపోయాడనీ చెబుతున్నారు. ఐతే ఈ సిద్ధాంతాలలోని సమస్య ఏమనగా, యేసు

మరణం గురించిన చరిత్ర ఆధారాలు ఇలాంటి వాదాలకు చోటివ్వడం లేదు. డా. గేరి హెబెర్ మాస్ దీన్ని వివరిస్తారు.

**డా. గేరి హెబెర్మాస్:** యేసు మరణించాడనేదే ఈ పట్టికలో మొదటి అంశము. యేసు మరణాన్ని గురించి నేటి పండితులు ఎందుకు ప్రశ్నించడం లేదు? ఉదాహరణకు జీసస్ సెమినారీ సంస్థను స్థాపించి, ఈ అంశాన్ని గురించి తమ గ్రంథాలలో వ్రాసిన పండితులు, జాన్ డొమినిక్ క్రొస్సన్, మార్కస్ బర్గ్ లు, యేసు క్రీస్తు జీవితంలో ఆయన మరణించాడనేది సత్యమని ఎందుకు రాశారు? ఎందుకంటే దీనికి బలమైన ఆధారాలున్నాయి.

సరే, ఆ ఆధారాలేమిటి? మొదటిది, సిలువ మరణమనగా, సిలువపై వ్రేలాడుతూ ఊపిరందక మరణించడం. మనిషి సిలువపైన వ్రేలాడుతున్నప్పుడు అతడి ఊపిరి తిత్తుల చుట్టూ ఉన్న వివిధ రకాల కండరాలను శరీరపు బరువు క్రిందికి లాగుతున్నప్పుడు, ఆ బరువు వలన కలిగే ఒత్తిడిలో మనిషి ఊపిరి పీల్చగలుగుతాడు గానీ, కొంత సేపటికి పక్షవాతపు స్థితిలోకి చేరుకొని, ఊపిరి వదలలేని పరిస్థితి వస్తుంది.

1950 దశకంలో జరిపిన ఒక ప్రయోగంలో మగవాలంటీరులను సిలువకు కొట్టివేసి, వేలాడ దీసి ఏమవుతుందో పరీక్షించారు. వేలాడుతున్న వాలంటీర్ల కందరికీ 12 నిమిషాల లోపల స్పృహ తప్పింది, కాళ్ళ క్రింద చీలలు గాని లేక మరేదైనా గాని ఉంటె ప్రయత్నించి పైకిలేవా వచ్చు పైకి లేస్తే, ఊపిరి తిత్తులలో కండరాలపై ఒత్తిడి తగ్గుతుంది. మళ్ళీ కొంచం సేపటికి క్రిందికి జారాల్సిందే. ఎక్కువ సేపు పైనే ఉండలేము గనుక క్రిందికి జారాల్సిందే. సిలువపై క్రిందికి వ్రేలాడితే మనిషికి ఊపిరాడదు. రోమను చరిత్రకారునికి వైద్యంలో డిగ్రీ ఉండాల్సిన అవసరము లేదు. ఒక మనిషి సిలువపైన కొద్దిసేపు - 30 నిమిషాల సేపు వ్రేలాడితే - చనిపోవాల్సిందే.

రెండవది, బల్లెంతో పొడవుగా యేసు ప్రక్కనుంచి రక్తం నీళ్లు కారాయని వ్రాయబడింది. కొందరు పండితులు, "అది యోహాను సువార్తలో ఉన్నది దానిని మేము నమ్మమని" చెప్పారు.

ఒక సంగతి చెబుతున్నాను. పురాతన కాలంలో సిలువ శిక్షలలో నిందితుడిని కౌప్ డే గ్రేస్, అనగా చచ్చేలా దెబ్బలు కొడతారని వ్రాయబడింది. అతన్ని చంపేందుకు చివర్లో ఇలా దెబ్బ కొడతారు. సిలువ శిక్షను ముగించేందుకు నిందితుని తలను చితక గొట్టిన కథనం కూడా ఉన్నది. అతడు ప్రజల్ని విల్లు బాణాలతో బెదిరించేవాడు చనిపోయాడని ధృవీకరించుకునేందుకు యేసుతో ఉన్న ఇద్దరినీ కూడా పొడిచారని యోహాను సువార్త చెబుతున్నది. క్రూసిఫిగురం అనే లాటిను పదానికి సిలువపైన వ్రేలాడుతున్న నిందితుడు మరలాపైకి

లేవకుండా కాళ్ళు విరుగగొట్టడమని అర్ధం. అన్ని సందర్భాలలోను శిక్షకుడు నువ్విక ప్రాణాలతో క్రిందికి దిగవని చెబుతున్నాడు.

కనుక మొదటి కారణం, సిలువపై వ్రేలాడుతుంటే మరణం తప్పదు ఊపిరి పీల్చలేరు.

రెండవది. మరణపు దెబ్బ. యేసు విషయంలో ఆయన గుండెలోకి బల్లేన్ని గుచ్చారన్నారు. జర్నల్ ఆఫ్ ద అమెరికను మెడికల్ అస్సోసియేషన్ లో పదిహేన్నేళ్ల క్రితం, ఊపిరి అందక పోవుట వలన యేసు చనిపోయాడని అన్నారు. మయో క్లినిక్ లోని పాథోలోజిస్ట్ తో కలిపి కొందరు రెసెర్చర్లు బల్లెం గుండెలోకి దిగగా నీరు బైటకు వచ్చిందన్నారు. ఇదెలా తెలిసింది? గుండె చుట్టూ ఉండే పెరికార్డియం అనే సంచిలోంచి నీరు వచ్చింది. యేసు మరణించాడు. ఆయన చనిపోకుంటే, మరణపు దెబ్బ ఆయన్ను చంపి ఉండేది.
మూడవ కారణం. ఇది భయంకరమైన విషయం ఇంత వరకు మీరేం నిరూపించారని మీరు అడగవచ్చు మూడవది పీల్చే శబ్దం చేసే ఛాతి. ఇది వైద్య పరంగా ప్రసిద్ధమైన క్రియ, మనల్ని ఎవరైనా ఛాతి పై భాగంలో కత్తితో పొడిస్తే, అది ఊపిరి తిత్తుల్లో దిగితే, మనమింకా బ్రతికే ఉన్నట్లైతే, ఆగాయపు రంధ్రంలోంచి ఏదో పీలుస్తున్న శబ్దం వస్తుంటుంది. గమనించండి ఆ శబ్దం వస్తున్నట్లైతే అతడింకా చనిపోలేదని చెప్పేందుకు మనం డాక్టారుగా ఉండాల్సిన పనిలేదు. ఈ రోజు నాకొక విద్యార్థి చెప్పాడు. ఒక జింకను గుండె భాగంలో తుపాకీతో కాల్చి దాని దగ్గరకు వెళ్లి చూస్తే - ఆ పీల్చే శబ్దం వస్తున్నది. మళ్ళీ కాలుద్దామని తుపాకి నెత్తితే శబ్దం ఆగింది. జింక చనిపోయింది.
బల్లెంతో, ప్రక్కలో పొడిచినప్పుడు, అది గుండెలో దిగకపోయినట్లైతే, ఏదో పీలుస్తున్న శబ్దం వస్తుంది గనుక మరణించలేదని తెలిసిపోతుంది.

కనుక, సిలువ శిక్షమరణాంతకమని నిరూపించే కొన్ని కారణాలు ఇవి. ఊపిరందక పోవడం, గుండె గాయం, ప్రక్కలో బల్లెము దిగబడితే చాతిలోనుండి ఏదో పీలుస్తున్న శబ్దం వస్తుంది.

యేసు క్రీస్తు మరణించినట్లు నటించలేదని నిరూపించడానికి కావాల్సిన చరిత్ర ఆధారాలు ఒక్కటి కూడా దీనిలో లభించలేదు. 1935 లో జర్మను మతవాది డేవిడ్ స్ట్రాస్, లైఫ్ ఆఫ్ జీసస్ గ్రంధాన్ని రాశాడు. అతడి మత వాదాన్ని బట్టి యూనివర్సిటీ లోంచి తొలగించి ఉద్యోగం తీసివేసి, పెన్షను ఇచ్చి పంపించేశారు. యేసును గురించి విమర్శించినందున జీవిత కాలానికి పెన్షన్లతో పంపివేశారు. యేసు చనిపోలేదని నమ్ముతున్న వారిని విమర్శిస్తూ అతడు వ్రాసిన గ్రంథంలోని మాటల్ని చెబుతున్నాను ఐతే 1835 వరకు యేసు చనిపోలేదనే సిద్ధాంతం ఎంతో ప్రజాధారణ పొందింది.

స్పృహ తప్పాడనే సిద్ధాంతంలోని సమస్యను చెప్పాడు. ఇది పరస్పర విరుద్ధమైన సిద్ధాంతం. యేసు సిలువపై మరణించి ఉండాలి. దాన్ని గురించి చింతించకండి. మరణించలేదు. సమాధిలో మరణించి ఉండాలి. దాన్ని గురించి చింతించకండి. మరణించలేదు.

ఒక్కడే సమాధి రాతిని దొర్లిచడం వీలుపడదు. చాలామంది దొర్లించాలి - సమాధి ముందున్న చిన్న సందులోంచి రాతిని కొండపైకి దొర్లించాలి ఆయన బలహీనంగా ఉన్నాడు. దాన్ని గురించి చింతించకండి. ఆయన రాతిని దొర్లించాడు. నడిచాడు, ఎంతదూరం? ఏమోమరి చీలలు కొట్టబడిన కాళ్లతో శిష్యులున్న చోటుకు పావుమైలు దూరం నడిచి వెళ్ళాడు.

స్ట్రాస్ ఇలా అడిగాడు, "ఇవన్నీ సమస్యలని అనుకుంటున్నారా? ఇది ప్రధాన సమస్య కాదు. యేసు మరణించలేదని అనడంలో సమస్యను చెబుతున్నాను". ఆయన శిష్యులున్న ఇంటికి వచ్చి తలుపుతట్టాడు. ఆయన తలుపు వద్దకు వచ్చినప్పుడు ఎలాగుంటాడు? అప్పుడు ఎలా గున్నాడు? బలహీనంగా, చమటలు శరీరం, ప్రక్కన గాయం మళ్ళీ తెరుచుకున్నది. వంగిపోయాడు. జుత్తు చాలా మురికిగా ఉంది. చెమటతో రక్తంతో జుట్టు అట్టలు కట్టింది. కుంటుతున్నాడు. "శిష్యులారా! నేను మృతులలోంచి లేస్తానని చెప్పాను కదా?" అన్నాడు.

స్ట్రాస్ చెబుతున్నాడు. ఇక్కడేమౌతున్నదో చూడండి. సజీవుడు. ఔను, లేచాడు. లేదు అప్పుడు వారు ఏం చేశారు? పేతురూ! నీ కుర్చీని ఇవ్వు. ఆంద్రెయా ! నీళ్లు తీసుకురా. యోహానూ! డాక్టరును పిలువు!. వారు "దేవునికి స్తోత్రం బాగుపడ్డారు, లేదా బాగుపడబోతున్నాడని" చెబుతారు. ఐతే వారు, ఆయన సమాధిలోంచి లేవబోతున్నారని మాత్రం చెప్పరు. కనుక ఫిలిప్పు ఒక మూలలో నుండి, "ఇదిగో నేను కూడా ఒక రోజున ఈయనలాగే పునరుత్థానం పొందుతానని" చెబుతాడని ఎదురు చూడకుండ. no thanks, thanks. నాకు ఈ శరీరం చాలు యేసును ఆ శరీరాన్నే ఉంచుకోనివ్వండి.

ఇదే స్ట్రాస్ చెబుతున్న అంశం. మూర్ఛ పోవడం లోని అంశాన్ని వదిలి వేస్తున్నాం: సజీవుడు - ఔను, పునరుత్థానం - లేదు. సమస్య ఏమిటి? ఆయన లేచాడనే అంశాన్ని కూడా శిష్యులు నమ్మకపోతే, క్రొత్త నిబంధన సంఘాన్ని స్థాపాయించాల్సిన పనిలేదు. సువార్త బోధించాల్సిన పనిలేదు. కనీసం ఆయన లేచాడని ఐనా వారు నమ్మాలి. మూర్ఛ సిద్ధాంతం ఈ సంగతిని మనకు తెలుపడం లేదు.

ముగింపు: ఊపిరి అందక పోవడం, గుండె, ఛాతి, స్ట్రాస్ విమర్శ. దీంతో ఇంకా అనేక సమస్యలున్నాయి. మరి, పౌలు సంగతేమిటి? యాకోబు సంగతేమిటి? క్రీస్తును నమ్మాలనే కోరిక వారికెలా కలిగింది? కనుక, రోమనుల సిలువ శిక్షలో యేసు మరణించాడని మనం గట్టిగా చెప్పగలం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** యేసు సిలువపైన ఉన్నప్పుడు ఆయనకు మత్తు పదార్థాలు ఇచ్చినందువలన ఆయన మరణించినట్లు కనిపించాడని, తన 'పాసోవర్ ప్లోట్' అనే పుస్తకంలో హుగ్ స్కోన్ఫిల్డ్ రాశాడు. డా. హేబార్ మాస్ వివరిస్తారు.

**డా. గేరి హెబెర్మాస్:** మన అంశాన్ని 1965 లో వచ్చిన ఎక్కువ అమ్ముడయిన పుస్తకం 'పాసోవర్ ప్లోట్' కు అన్వయిస్తే ఏమౌతుంది? యేసు సిలువపై మరణించ లేదని ఈ రచయిత సూచించాడు - ఐతే, పలువురి కిది గుర్తుండదు గాని, "ఇది కేవలం ఒక సూచన మాత్రమే. ఇది నిజంగా జరిగినదనడం లేదన్నాడు". క్రీస్తు సిలువపై మరణించినట్లైతే ఏమౌతుంది అన్నాడు.

అతడు ఊపిరి అందకపోవడం జరగలేదన్నాడు. యేసు గుండెలోను, ప్రక్కలోను బల్లెం దిగనేలేదు అన్నాడు. స్ట్రాస్ విమర్శలను ఒప్పుకోనన్నాడు. కనుక యేసు సిలువపై మూర్ఛపోయాడనే సిద్ధాంతాన్ని పలువురు విమర్శకులు అంగీకరించలేదు. నిజానికి, యేసు మూర్ఛ పోవడమనేది మా అభిప్రాయం కాదని పలువురు సూచించారు. ఎందుకంటే ఇన్ని ఆధారాలను నిర్లక్ష్యం చేయడం కుదరదనేదే ఇక్కడ ముఖ్యాంశం.

మరొక సంగతి చెబుతున్నాను. 1835 లో వచ్చిన స్ట్రాస్ విమర్శల తర్వాత, ఆల్బర్ట్ స్వెయిట్జర్ తన ప్రఖ్యాత గ్రంథం, 'ద క్వెస్ట్ ఫర్ ద హిస్టారికల్ జీసస్' లో 1840 తర్వాత మూర్ఛ సిద్ధాంతాన్ని బలపర్చిన పండితులను ఎవ్వరినీ ఉదహరించలేదు. చరిత్రాత్మకంగా చెబితే, స్ట్రాస్ సిద్ధాంతం మాత్రమే, యేసు సిలువపై మూర్ఛపోయాడనే సిద్ధాంతాన్ని చంపివేసిందని చెప్పగలము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మధ్యలోంచి చూస్తున్న వారికి - డా. గేరి హెబెర్ మాస్ విమర్శక పండితులందరూ అంగీకరించిన 12 చరిత్ర సత్యాలను విమర్శిస్తున్నారు. ఈ పన్నెండు సత్యాల ప్రాధాన్యత ఏమిటనగా యేసును గురించిన సాంప్రదాయిక, క్రైస్తవ విశ్వాసాలకు అవి చరిత్ర ఆధారాలను సమకూరుస్తున్నాయి. జీసస్ సెమినరీ వారి వాదాన్ని వ్యతిరేకిస్తున్నాయి. యేసు క్రీస్తు పునరుతానాన్ని వివరించడానికివి ప్రయత్నిస్తున్న సహజ సిద్ధాంతాలన్నిటినీ తోసిపుచ్చు తున్నాయి. తర్వాత మనం యేసు సమాధిని గురించి పరిశీలించ బోతున్నాం. అదెందుకు ముఖ్యమైనది? వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** అపొస్తలుడు పౌలు చెబుతున్నట్లు క్రీస్తు మరణానికి, పునరుత్తానానికి మొదటి ప్రాధాన్యత నిస్తున్న విశ్వాసి, ఇక్కడ నుండి పైపైపుకు వెళ్ళాలి?

యేసు సిలువపై మరణించాడని తల్మూద్ కూడా చెబుతున్నది. తర్వాత సమాధి చేయబడినాడు. ఈ సంగతిని ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు. ఇది మామూలుగా జరిగే సంగతే. మృతులను పాతిపెట్ట వలసిందే. ఐతే, యేసు సమాధి చేయబడినాడని క్రొత్త నిబంధనలో చెబుతున్న వాక్యభాగాలేమిటి?

మొదటిగా, ఈనాడు విమర్శకులు పౌలు మాటలని అంగీకరించినట్లుగా సువార్తల్ని అంగీకరించకపోయినా. యేసును ఉంచిన సమాధి శూన్యంగా ఉన్నదనే మాటను నాలుగు సువార్తలు అంగీకరించాయని మాత్రం చెప్పుకుందాం. సరేనా? విమర్శకుడు "నాకు సువార్తలంటే నచ్చదన్నాడు".

ఐతే, రెండవ అంశం. విమర్శకులకు సవార్తలు నచ్చనంత మాత్రాన సువార్తలు అబద్ధమని అనడానికి వీలులేదు. యేసు శరీరాన్ని మీరెక్కడో పాతి పెట్టబడినాడనే సాక్ష్యాధారం. ఈ వాదాన్ని ఎవ్వరూ అంగీకరించలేదు. ఎందుకు? మరెక్కడో పాతిపెట్ట బడ్డాడనే పురాతన ఆధారాలేవీ లభించలేదు. మీరు వివిధ కారణాల్ని చెప్పవచ్చు. ఐతే, ఇప్పుడు అవిశ్వాసిని అదే ప్రశ్నను క్రైస్తవుడిని అడిగే ఆ వివరాలను అడుగుదాం. సువార్తలు చెబుతున్నట్లుగా యేసు సమాధి చేయబడలేదనే సాక్ష్యాన్ని చూపండి.

మూడవ అంశం. యేసు, సమాధి కథనాలలో యోసేపు, నీకొదేముల పేర్లు వ్రాయబడినాయి, వారు నిజంగా సమాధి చేయకపోయినట్లైతే ఆ పేర్లు అక్కడ ఎందుకు ఉన్నవో చెప్పుట కష్టం. సమాధిని చేయని వారి పేర్లను అనవసరంగా ఆ కథనంలో ఎందుకు చేర్చాలి? తాము చెబుతున్న సంగతి నిజమేనని నమ్మినవారే ఈ విధంగా చెప్పగలరు.

తర్వాత కొన్ని ఆది కథనాలున్నవి. దీన్ని గురించి మేము మొదట్లోనే చెప్పాము - సిద్ధాంతాలు. మొదటి కొరింథీ 15, గుర్తున్నదా, మూడు అంశాలు, తర్వాత, వాదాలు లేఖనాల ప్రకారం ఆయన చనిపోయి, తిరిగి లేచి పలువురికి కనిపించాడని పౌలు చెబుతున్నాడు. సరే, ఈ కథనాన్ని పౌలుకు ముందే వచ్చిన ఆది పుస్తకాలలో గమనించండి. ఒకరు చెనిపోయి, సమాధి చేయబడి తిరిగి లేచాడని ప్రజలంటారు. పాతిపెట్టబడినట్లు పౌలు చెబుతున్నాడు. ఐతే దానికంటే కొంచం ముందుకు వెళ్ళాడు. శూన్య సమాధి వ్యాఖ్యానంలో దాన్ని గురించి చెప్పుకుందాము. మొదటి కొరింథీ 15 సమాధి చేయబడినాడని ఉన్నది. ఇక్కడ మళ్ళీ ఆది సాక్ష్యం కనిపిస్తున్నది.

మరొక మంచి వాదం అపొస్తలుల కార్యములు 13:29 ఎందుకు? ఎందుకంటే, నేను ముందే చెప్పినట్లు అపొస్తలుల కార్యములు 13 లో మరొక చిన్న సిద్ధాంతం, క్లుప్తమైన సిద్ధాంతం ఉన్నదని విమర్శక పండితులు ఒప్పుకుంటున్నారు. ఆయన మన సమాధిలో పెట్టారని అపొస్తలుల కార్యములు 13:29 చెబుతున్నది. కనుక రెండు పురాతన వాదాలు మనకు కనిపిస్తున్నాయి. మనకు సువార్తలున్నాయి. యోసేపు, నీకొదేములను ఎదురించే సాక్ష్యాధారం లేదు. మొదటి కొరింథీ 15 అపొస్తలుల కార్యాలు 13 చివరగా, యేసు, యెరూషలేములో పాతిపెట్టబడకుండినట్లైతే, వారు ఆ ఊరిపేరు చెప్పేవారు కాదు. ఎందుకంటే తప్పు అని నిరూపించేందుకు వీలున్న ఒకేఒక్క సాక్ష్యం అదే. వారు శరీరాన్ని దొంగిలించి ఆయన ఇక్కడ లేడనగలరు.

ఐతే, యెరూషలేములో ఆమాట చెప్పలేరు. కనుక సమాధిని గురించి సువార్తలు చెబుతున్న కథనాలు ఆదికాలంలోనే సమాధిని గురించి పౌలు చెప్పిన మాటలు నిజమని నమ్మేందుకు ఆరు ఆధారాలున్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఆతర్వాత మనం శూన్య సమాధిని పరిశీలిద్దాం. ఇది కూడా చరిత్ర సత్యమే. ఇది సమాధిలోని యేసు శరీరం ఏమయ్యింది? యేసు ఏమయ్యాడనే ప్రశ్నలకు దారి తీస్తుంది. డా. హెబెర్ మాస్ వివరిస్తారు.

**డా. గేరి హెబెర్మాస్:** సరే. తర్వాతి అంశానికి వెళదాం. ఆయన మరణించాడు. పాతిపెట్టబడ్డాడు. సమాధిలో ఏం జరిగింది? ఆయన లేచినాడని బైబిలు చెబుతున్నది. ఐతే సమాధికీ, పునరుత్తనానికి మధ్య సమాధి కాలీ చేయబడిందని అన్నారు. యేసు లేవటంతో సమాధి కాలీ అయ్యింది. దీన్ని నెమ్మేందుకు కారణమున్నదా? మళ్ళీ మొదటి అంశంగా నాలుగు సువార్తలు శూన్య సమాధిని గురించి వ్రాశాయని చెబుతున్నాము. వెంటనే విమర్శకులు, "ముందే చెప్పాం" మాకు సువార్తలంటే నచ్చవంటున్నారు. శూన్య సమాధిని గురించి సువార్తలు చెబుతున్న కథనాలకు ఆధారంగా ఉన్న అంశాలేమిటి? బైబిలులోని మూడు ముఖ్య ఆధారాలను మీకు చూపిస్తాను.

మొదటిది, యేసు లేని శూన్య సమాధిని చూసిన మొదటి సాక్షులు స్త్రీలు. ఎందుకండీ ముఖ్యమైనది? ఎందుకంటే మీరు కల్పిత కథల్ని చెబుతున్నట్లైతే - సోమవారం ఉదయం ఆదివారపు ఫుట్ బాల్ కథను చెప్పడం మీకు గుర్తున్నదా? - సంఘటన జరిగిన కొంత కాలం తర్వాత, ఆది క్రైస్తవుల నోళ్ళలో మీరు మాటల్ని పెట్టి కల్పిత కథను చెప్పిస్తున్నట్లైతే, స్త్రీలను మొదటి సాక్షులుగా వాడుకోరు. ఎందుకు? మొదటి శతాబ్దంలో న్యాయస్థానంలో సాక్ష్యం చెప్పేందుకు వారికి అనుమతిలేదు. వారు నిజం చెబుతారని ప్రజలు నమ్మేవారు కాదు. మనకు ఆ సంగతిని చెప్పారు. వారు సాక్ష్యం చెప్పకూడదు. ఐతే, సాక్ష్యం చెప్పకూడదని స్త్రీల నిక్కడ ఎందుకు వాడుకున్నారు? ఇది చిన్న పిల్లల్ని ముఖ్య సాక్ష్యులుగా నిలువబెట్టడంలా ఉంటుంది. స్త్రీలు శూన్య సమాధిని చూశారు. యేసును చూశారు. అని ఎందుకు వ్రాశారు? ఎందుకంటే అందరికంటే ముందుగా స్త్రీలు శూన్య సమాధిని చూశారు. సరేనా?

రెండవ కారణం. సమాధిలో ఎవరూ లేరని యూదులు నమ్మరు. చూడండి, చరిత్రలో ఒక సత్యం చరిత్రలో ఒక పద్ధతి ఉన్నది. విమర్శకుడు దేన్నీ అంగీకరిస్తే అది సత్యమే అయ్యుంటుందనేది. మీకు ఒకరు నచ్చకపోతే, అతడు అలాంటివాడు. ఇలాంటివాడు, ఐతే ధైర్యశాలి అని చెబితే, అతడు తప్పక ధైర్యశాలి అయ్యుంటాడు. అది శూన్య సమాధి అని శిష్యులన్నారు. శిష్యులు శరీరాన్ని దొంగిలించారని వారనుకున్నారు. ఐతే ఎవ్వరూ, సుప్రసిద్ధ పండితులు ఎవ్వరూ, ఆ సిద్ధాంతాన్ని రెండొందల ఏళ్ళు సమర్ధించలేదు. ఎందుకంటే హతసాక్షులు

అబద్ధికులు కాలేరు. శిష్యులు మారుమనస్సు పొంది క్రీస్తు నేందుకు విశ్వసించారో వారు చెప్పలేరు. వారు యేసు శరీరాన్ని దొంగిలిస్తే, యాకోబుకు వివరణ ఇవ్వలేరు. పౌలు రచనలకు వివరణ ఇవ్వలేరు. కనుక, ఆ వివరణ ఏమాత్రం కచ్చితమైనదిగా ఉండదు. మరింకేమి మిగిలింది? యూదులంటున్నట్లు, శిష్యులు శరీరాన్ని నిజంగా దొంగిలించినా, ఈ మాట తర్కానికి నిలువలేదు. యూదుల నాయకులు ఇక్కడ ఏదో కథను అల్లుతున్నట్లు కనబడుతున్నది. సత్యాన్ని వివరించేందుకు శరీరం లేదని కథను అల్లుతున్నారు.

మూడవ వాదం. నేనిప్పుడే ఆది వచనం మొదటి కొరింథీ 15 గురించి చెప్పాను. యేసు, మన పాపముల కొరకు మరణించి పాతిపెట్టబడి, తిరిగి లేచి, కనిపిస్తే ఏంజరుగుతుంది? శరీరం అక్కడ అండదు. లోనికి వెళ్ళినది పైకివచ్చింది. ఇక్కడ ఒక బలమైన సూచన ఉన్నది. మొదటి కొరింథీ 15, యేసు సమాధి చేయబడినాడంటున్నది. తర్వాత, శూన్య సమాధిని గురించి కూడా అక్కడ వ్రాయబడి ఉన్నది.

బైబిలులోని ఇతర వచనాలు నుండి దీన్ని గ్రహించాము. సమాధి వంటిదే, యెరూషలేము అనే అంశం. సమాధిలో శరీరం లేదని చెప్పేందుకు యెరూషలేమును ఎంచుకోరు. ఎందుకంటే, సమాధి శూన్యంగా లేదనేందుకు ఇక్కడ అవకాశమున్నది. సమస్య మళ్ళీ మొదటికి వస్తుంది.

అపోస్తలుల కార్యములు 13:29- ఆది సిద్ధాంత పరమైన వాక్య భాగం, యేసును ఉంచిన సమాధిలో ఎవరూ లేరన్నది. కనుక ఇక్కడ మరో ఆరు వాదాలున్నాయి. ముఖ్యముగా స్త్రీల సంగతి నాకు నచ్చింది. యూదులు సమాధిలో ఎవరూ లేరనడం నచ్చింది. మొదటి కొరింథీ 15 లో పౌలు సిద్ధాంతం నచ్చింది. "చూడండి, సువార్తలలోని ఈ మూడు సంగతులను బట్టి వీటిలో కొంత సత్యమున్నదని గ్రహించాలని" ఈ వాదాలు గట్టిగా మనకు గుర్తుచేస్తున్నాయి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఈ రోజు యేసును గురించిన మూడు చరిత్ర సత్యాలను గమనించబోతున్నాం. మొదటిది - యేసు సిలువపై మరణించాడు. రెండవది, సమాధిచేయబడ్డాడు, మూడవది సమాధిలో ఎవరూ లేరు. యేసు సిలువ వేయబడి, సమాధి చేయబడటం చూసిన తర్వాత ఆయన తమకు కనిపించాడని శిష్యులందరూ నమ్మిన సత్యాన్ని గురించి వచ్చేవారం చర్చిద్దాం. దీనిని ఎలా వివరించగలం? అందరికి భ్రమలు, దర్శనాలు కలిగాయా? లేక నిజంగా యేసు కనిపించాడా? ఈ ప్రశ్నలకు మేము వచ్చే వారం జవాబు చెబుతాం. ఇప్పుడు డా. హెబెర్ మాస్ ఈ రోజు మనం విన్న సంగతులను క్లుప్తీకరించి చెప్పబోవుతున్నారు.

**డా. గేరి హెబెర్మాస్:** ఈ చర్చ ఎక్కడికి తీసుకు వెళుతున్నది"మొదటి విమర్శకులు ఇరవై నాలుగు అంశాలని చెప్పగలరన్నాను తర్వాత", పర్వాలేదు. పన్నెండు చాలు నన్నాను. పన్నెండు చాలా ఎక్కువనుకునే వారికి నన్ను నమ్మండి, ఈ అంశాన్ని గురించి అంతకంటే చాలా ఎక్కువమందే వ్రాశారు -

నాలుగంశాలనిస్తున్నాను. ఈ అంశాన్ని బట్టి, మరణించిన వ్యక్తియే తిరిగి లేచాడని గ్రహించగలమని అన్నాను. ఈ రెండు సంఘటనలకు మధ్య పాతిపెట్టబడటం, శూన్య సమాధి ఉన్నాయి. ఈ రెండిటిని నమ్మడానికి ఆరు కారణాలను చెప్పాను.

ఇప్పటి వరకు మేము చర్చించని అంశం యేసు ప్రజలకు కనబడటం. ఇది అన్నిటికన్నా ముఖ్యమైన సాక్ష్యం.. కారణ మేమనగా సమాధిలోనుంచి లేచిన యేసును చూశామని శిష్యులు నమ్మారని అంగీకరించడానికి విమర్శకులు ఒప్పుకున్నారు యేసు సమాధిలో నుంచి లేచాడనడానికి ఇది మంచి సాక్ష్యాధారం.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్:

JAshow.org